# e-News letter

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

మేయర్ నన్నపునేని నరేందర్




కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్


నమస్తే తెలంగాణ

హమారా వరంగల్

I | శనివారం, 03 సెప్టెంబర్ 2016 | వరంగల్


# శుభ్రతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి..

- మేయర్ నన్నపునేని నరేందర్..
- రెండో రోజు నగరంలో ఆకస్మిక తనిఖీలు..
- ముగ్గురికి మెమోలు.. ఒకరి సస్పెన్షన్‌కు ఆదేశాలు..

వరంగల్‌సిటీ, నమస్తేతెలంగాణ, సెప్టెంబర్ 2 : ...





అంతుపరచాలను తనిఖీ చేస్తున్న మేయర్ , డిప్యూటీ మేయర్

వాటర్‌ట్యాంక్ సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

# మరీ ఇంత అధ్వానమా!

వరంగల్ అర్బన్ :

**జం**తు వధశాలల్లో మేకలు, గొర్రెలను వధించే క్రమంలో గ్రేటర్ ఉద్యోగులు పర్యవేక్షిస్తున్నారా, సిబ్బంది నిబంధనలు పాటిస్తున్నారా అనేది అందరి అనుమానం. కానీ ఈ అనుమానం నిజమేనని గ్రేటర్ మేయర్ నన్నపునేని తనిఖీలో వెల్లడైంది. బల్దియా పాలనను గాడిలో పెట్టేందుకు రంగంలోకి దిగిన ఆయన రెండో రోజు శుక్రవారం కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారు జామున హన్మకొండ ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు సమీపంలోని జంతు వధశాలను ఆయన పరిశీలించారు. కేవలం పెద్ద కింద కోసిన పశువులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో మేకలు, గొర్రెలను వధిస్తుండడాన్ని మేయర్ గుర్తించారు. దీనికి అధికార ప్రతినిధి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభాష్ ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక చేసేదేం లేక జంతువధశాలను ఆధునీకరించాలని నిర్ణయానికి వచ్చారు. జంతువధశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభాష్‌ను సస్పెండ్ చేయాలని ఇన్‌చార్జ్ ఎంహెచ్‌వో సాంబశివ రావుకు ఫోన్‌లో ఆదేశించారు. అలాగే, జంతువధశాలల సమీపంలో అనధికారిక నిర్మాణాలపై నివేదిక ఇవ్వాలని సీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్‌ను సూచించారు. అలా వరంగల్‌లో డంప్ యార్డు కోసం స్థలాల సేకరణ విషయమై గీసుకొండ, వరంగల్, ధర్మసాగర్, హసన్‌పర్తి తహసీల్దార్లతో చర్చించాలని ఏసీపీ శైలజను సూచించారు. నగరంలోని ప్రధాన రహదారుల డివైడర్ల మధ్యలో.. ముఖ్యంగా హన్మకొండ అదాలత్ జంక్షన్ వద్ద నాటిన మొక్కలను అందంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారి సదానందంను మేయర్ నరేందర్ సూచించారు.



హన్మకొండ జంతు వధశాలలో తనిఖీ చేస్తున్న మేయర్ నరేందర్

- అపరిశుభ్రంగా జంతువధశాల
- వాటర్ ట్యాంకుల్లో ఎండిన మొక్కలు
- రెండో రోజు తనిఖీల్లో గుర్తించిన మేయర్ నరేందర్
- ఒకరి సస్పెన్షన్, ఇద్దరికి మెమోలు జారీ చేయాలని ఆదేశం

**మొక్కలు ఎండిపోవడంపై ఆగ్రహం**

వరంగల్‌లోని ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు సమీపంలోని వాటర్ ట్యాంక్‌ను మేయర్ నన్నపునేని నరేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్యాంక్ ఆవరణలో అపరిశుభ్రంగా ఉండగా, హరితహారంలో భాగంగా తెచ్చిన మొక్కలు ఎండిపోయి కనిపించాయి. దీంతో మేయర్ అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, సక్రమ నిర్వహణకు విధులకు రాని లైన్‌మెన్లు నాగరాజు, రవికి మెమో జారీ చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఆ తర్వాత నక్కలగుట్ట వాటర్ ట్యాంక్‌కు వెళ్లగా అక్కడ వాచ్‌మెన్ లేకపోవడంతో ఆయనను విధుల్లో నుంచి తప్పించాలని మేయర్ సూచించారు. అక్కడే బల్దియా డీఈ సంతోష్‌తో పలు అంశాలపై మేయర్ చర్చించారు. తనిఖీల్లో మేయర్ వెంట డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్ తదితరులు ఉన్నారు. కాగా, మేయర్ నరేందర్ వరుసగా రెండో రోజు తనిఖీ చేయడంతో అధికారుల్లో, ఉద్యోగుల్లో గుబులు మొదలైంది.



వరంగల్ నేత్ర వైద్యశాల పక్కన వాటర్ ట్యాంక్ వద్ద ఎండిపోయిన మొక్కలను పరిశీలిస్తున్న మేయర్



నక్కలగుట్ట వాటర్ ట్యాంక్ వద్ద డీఈ సంతోష్‌తో మాట్లాడుతున్న మేయర్ నరేందర్

సాక్షి వరంగల్ సిటీ
Sat, 03 September 2016
epaper.sakshi.com/c/12944537

# ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు సహకరించాలి

**కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్**

**కార్పొరేషన్ :** వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం 50 మైక్రాన్ల కంటే తక్కువ స్థాయిలో ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వినియోగించవద్దని కోరారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా, అందరూ పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా జూట్‌తో చేసిన సంచులు, ఇతర సంచులను ఉపయోగించాలన్నారు. ఎవరైనా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయించినా, కొనుగోలుచేసినా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆంధ్రజ్యోతి
Sun, 04 September 2016
epaper.andhrajyothy.com/c/12971407

# మీ చేతుల్లోనే నగర పరిశుభ్రత



సైకిల్ రిక్షా కార్మికుడితో మాట్లాడుతున్న దృశ్యం



తనిఖీల సందర్భంగా హన్మకొండలో టీ తాగుతున్న మేయర్



హన్మకొండ ఎన్‌జీవో కాలనీ ప్రాంతంలో మాట్లాడుతున్న మేయర్



కాజీపేట సర్కిల్ కార్యాలయంలో కార్మికుల హాజరును పరిశీలిస్తున్న మేయర్ నరేందర్

- బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించండి
- మూడో రోజు తనిఖీల్లో మేయర్ నన్నపునేని నరేందర్
- శానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్, ఇద్దరు కార్మికులకు తాఖీదులు

వరంగల్ అర్బన్ :

[illegible]

## నెలాఖరులోగా సమస్యలు పరిష్కరిస్తా

[illegible]

# వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## బల్దియా డీసీ ఇంద్రసేనారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

కరీమాబాద్ : వర్షాకాలంలో అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని బల్దియా డిప్యూటీ కమిషనర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం 21వ డివిజన్ కరీమాబాద్‌లోని తోట్లవాడలో సీజనల్ వ్యాధుల నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ సాధనాల సంధ్య, కార్పొరేటర్ మేడిది రజిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సీఓ శ్రీలత, నాయకులు మేడిది మధుసూదన్, బజ్జూరి వాసు, తోట సుధాకర్, బండి చక్రపాణి, కృష్ణంరాజు, నాగపూరి కల్పన, నిర్మల, రవి పాల్గొన్నారు.

**పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం**

ఖిలావరంగల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు దరిచేరవని కార్పొరేటర్ యెంబాడి రవీందర్ సూచించారు. 20వ డివిజన్ శాకరాశికుంటలో డెంగీ వ్యాధి నివారణపై శనివారం బల్దియా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవీందర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బల్దియా ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ సంధ్య, నాయకులు ఎలగందుల సుధాకర్, సురేందర్, సాంబయ్య, మనోహర్, సరేష్, అశోక్, శానిటర్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ రవీందర్, జవాన్ శ్రీను పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ సిటీ
Sun, 04 September 2016
epaper.sakshi.com/c/12971537

# కాలనీల్లో మేయర్ పర్యటన..

**కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు.. పారిశుద్ధ్యంపైనే ప్రత్యేక దృష్టి..**



మేయర్‌కు కాలనీ సమస్యలను వివరిస్తున్న మహిళ

వరంగల్‌సిటీ, నమస్తేతెలంగాణ, సెప్టెంబర్ 3 : మహా నగరపాలక సంస్థ మేయర్ నన్నపునేని నరేందర్ ఆకస్మిక తనిఖీల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో రోజు శనివారం తెల్లవారు జామున నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పారిశుద్ధ్య వ్యవస్థను గాడిలో పెట్టడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. శనివారం మొదట కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ పారిశుద్ధ్య కార్మికుల హాజరు పరిశీలించారు. అలాగే సర్కిల్ కార్యాలయంలోని మరుగుదొడ్లు దుర్వాసన వస్తుండడంతో మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులుగా ఉన్న ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను మందలించాలని అధికారులను ఆదేశించారు. అక్కడి నుంచి ఆర్‌టీసీ ప్రధాన రహదారి వెంట కాలినడకన పర్యటిస్తూ తనిఖీలు చేశారు. దేశాయిపేట ప్రవేశమార్గం పక్కన చెత్తపడి ఉండటం, దుర్వాసన వస్తుండడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్, కాంట్రాక్టర్లను మందలించారు. వెంటనే అక్కడి నుంచి చెత్తను తొలగించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ప్రాంతంలో పర్యటించారు. కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన డంపర్ బిన్‌ను తొలగించాలని ఆదేశించారు. రోడ్లపై చెత్త వేస్తున్న వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలో మేయర్ పర్యటించారు. అక్కడ పారిశుద్ధ్యం అధ్వాన్నంగా రోడ్లపై ఉండడంతో వెంటనే వాటిని తొలగించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. డ్రైనేజీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని మహిళలు మేయర్‌ను కోరారు. అక్కడి నుంచి మేయర్ వరంగల్‌లోని మిల్స్‌కాలనీలో ఆకస్మిక తనిఖీలు చేశారు.

**నలుగురు ఉద్యోగులకు మెమోలు..**

మేయర్ నన్నపునేని నరేందర్ ఆకస్మిక తనిఖీల్లో నలుగురు ఉద్యోగులకు మెమోలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, జవాను శ్రీనివాస్, ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

**పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం..**

నెల రోజుల్లో నగర పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని మేయర్ నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. ఆకస్మిక తనిఖీల్లో కార్మికులు తమ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో మాట్లాడారు. త్వరలోనే కార్మికులకు డ్రెస్సులు, పనిముట్లు అందిస్తామన్నారు. జూలై, ఆగస్టు నెల వేతనాలను త్వరలోనే చెల్లిస్తామన్నారు. ఈపీఎఫ్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఐయామెటిక్ హాజరులో సమస్యలు వస్తున్న నేపథ్యంలో మరింత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కార్మికుల హాజరులో ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

నమస్తే తెలంగాణ
Sun, 04 September 2016
epaper.namasthetelangaana.com/c/12971168

# పారిశుద్ధ్య పనులు దయనీయం

- పరిశుభ్రతను మెరుగుపర్చాలి..
- నగరంలో మూడో రోజు మేయర్ తనిఖీలు



కాజీపేటలో కార్మికులతో మాట్లాడుతున్న మేయర్

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** మహా నగరంలో పారిశుద్ధ్య పనులు దయనీయంగా ఉన్నాయి. పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని మేయర్ నన్నపునేని నరేందర్ సూచించారు. 'ఈనాడు' జిల్లా పత్రికలో వచ్చిన వరుస కథనాలతో స్పందించిన మేయరు శనివారం మూడో రోజు ఆకస్మిక తనిఖీలు కొనసాగించారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల నుంచి నేరుగా కాజీపేట సర్కిల్ కార్యాలయానికి వెళ్లారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు వివరాలు పరిశీలించారు. 28 మంది కార్మికులకు ఇద్దరు గైర్హాజరయ్యారు. దీనిపై వివరణ ఇవ్వాలని మేయర్ కోరారు. కాజీపేట సర్కిల్ కార్యాలయ ఆవరణలో మరుగుదొడ్లను పరిశీలించారు. నిర్వహణ తీరు దయనీయంగా ఉంది. మరుగుదొడ్ల నిర్వహణకు బాధ్యులైన ఇద్దరు ఉద్యోగులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కాజీపేట నుంచి నిట్ రహదారి పరిసరాలను తనిఖీ చేశారు. ఈ మార్గంలో ఓ రెస్టారెంట్ నిర్వాహకులు వ్యర్థాలను రోడ్డుపై పడేశారు. వెంటనే శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంరాజ్, కాంట్రాక్టర్‌ను పిలిపించారు. ఇలా మరోమారు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుబేదారి, లోటీ మసీదు, ఎక్సైజ్‌కాలనీల్లో మేయర్ పర్యటించారు. ఇంటింటా చెత్త సేకరణ, చెత్త తరలింపు జాప్యానికి కారణమైన శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, జవాన్ శ్రీనివాస్‌లపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వీరికి నోటీసులు ఇవ్వాలని సూపర్‌వైజరు సురేందర్‌కు సూచించారు. అనంతరం హంటర్‌రోడ్ ప్రాంతం, వెంకటేశ్వరకాలనీల్లో పర్యటించారు. స్థానికులు సమస్యలను మేయర్‌కు వివరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ ప్రాంతంలోని మిల్స్‌కాలనీ కూడలిని పరిశీలించారు. రహదారిలో వెలిసిన ఆక్రమణలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. వెంటనే ఏసీపీ రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీర్ల శ్రీనివాస్‌లతో మేయర్ మాట్లాడారు. ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.

**కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం..**

మహా నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని మేయర్ నరేందర్ చెప్పారు. కాజీపేట సర్కిల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు మేయరుకు తమ గోడును వివరించారు. బయోమెట్రిక్ యంత్రంలో లోపాలతో జీతాలు తక్కువగా వస్తున్నాయని వాపోయారు. ఇలా రెండు నెలలుగా జీతాలు సక్రమంగా రావడం లేదని ఫిర్యాదుచేశారు. ఈ సమస్యపై మేయర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. జులై, ఆగస్టు నెలల జీతాలు ఒకేసారి చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్‌లు అమలుచేయాలని కోరారు. బయోమెట్రిక్ యంత్రాలను సరిచేసి కొత్త సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# పరిశుభ్రతతో వ్యాధులు నివారించవచ్చు..

**ఎంహెచ్‌వో సాధనాల సంధ్య**

కరీమాబాద్, సెప్టెంబర్ 3: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినట్లైతే వ్యాధులను అరికట్టవచ్చని ఎంహెచ్‌వో సాధనాల సంధ్య తెలిపారు. శనివారం కరీమాబాద్ తోట్లవాడలో 21వ డివిజన్ కార్పొరేటర్ మేడిది రజిత ఆధ్వర్యంలో డెంగీ జ్వరం పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగపూరి కల్పన, మెప్మా సీవో శ్రీలత, టీఆర్ఎస్ నాయకులు మధుసూదన్, పార్వతి కృష్ణంరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంహెచ్‌వో సాధనాల సంధ్య

***20వ డివిజన్‌లో..***

20వ డివిజన్ సాకరాశికుంటలో కార్పొరేటర్ ఎంబాడి రవీందర్ ఆధ్వర్యంలో డెంగీ జ్వరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంహెచ్‌వో సంధ్య మాట్లాడారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, మలేరియా ఇన్‌స్పెక్టర్ రవీందర్, జవాన్ శ్రీను, టీఆర్ఎస్ నాయకులు సుధాకర్, సురేందర్, సాంబయ్య, మనోహర్, ఆర్పీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ వరంగల్
Sun, 04 September 2016
epaper.namasthetelangaana.com/c/12971116

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి

- ప్లాస్టిక్ కవర్లు వాడినా, అమ్మకాలు చేసినా జరిమానాలు
- కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

వరంగల్‌సిటీ, నమస్తేతెలంగాణ: వరంగల్ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన కవర్లను ఎవ్వరూ వినియోగించకూడదని తెలిపారు. నగర వ్యాపారస్తులు దీనిని గమనించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ కవర్లను వినియోగించాలని కమిషనర్ వ్యాపారస్తులకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో పర్యావరణం కలుషితం అవుతోందని ఆయన పేర్కొన్నారు.

**ఉల్లంఘిస్తే జరిమానాలు..**

నిబంధనలు ఉల్లంఘించి 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వినియోగించినా చట్టపరమైన చర్యలతో పాటు రూ.5 వేల నుంచి రూ. 25 వేల వరకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అలాగే ప్లాస్టిక్ కవర్ల వినియోగదారుడిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మొదట 500 వరకు జరిమాన విధిస్తామని, అలాగే వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నగర ప్రజలు, వ్యాపారస్తులు దీనిని గమనించి ప్లాస్టిక్ వినియోగాలను, అమ్మకాలను మానుకోవాలని సూచించారు. కార్పొరేషన్‌కు సహకరించి ప్లాసిక్ రహిత నగరంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యంలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

వరంగల్
Sun, 04 September 2016
epaper.namasthetelangaana.com/c/12971134

# మహా నగరంలో ప్లాస్టిక్ నిషేధం

- విక్రయిస్తే వ్యాపారులకు, వాడితే ప్రజలకు జరిమానా
- వెల్లడించిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

**వరంగల్ అర్బన్ :** వరంగల్ మహా నగరంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలులోకి వచ్చింది. కవర్లు విక్రయించే వ్యాపారులు, వినియోగించే ప్రజలకు జరిమానా విధించేందుకు రంగం సిద్ధమైంది. గతంలోనే కవర్లపై నిషేధం ఉన్నా సక్రమంగా అమలు కావడం లేదు. దీంతో ఇక నుంచి విస్తృతంగా తనిఖీలు చేయాలని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఉద్యోగులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 ప్రకారం 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వాడినా చట్టరీత్యా నేరమన్నారు. ఈ విషయాన్ని వ్యాపారులు, ప్రజలు గమనించాలని సూచించారు. కవర్లు అమ్మిన వ్యాపారులకు రూ.5వేల నుంచి రూ.25వేల వరకు జరిమానా విధిస్తామని తెలిపారు. అయినా వారు మారకపోతే షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇక కవర్లు వినియోగిస్తూ కంటపడిన ప్రజలకు మొదటిసారి రూ. 250 నుంచి రూ.500 వరకు జరిమానా విధిస్తామని, ఆ తర్వాత క్రిమినల్ కేసులు పెడతామని పేర్కొన్నారు.

సాక్షి వరంగల్ సిటీ
Sun, 04 September 2016
epaper.sakshi.com/c/129